# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
# కేంద్ర కమిటీ

**పత్రికా ప్రకటన**

**28 నవంబర్, 2022**

### పీఎల్‌జీఏ 22వ వార్షికోత్సవాలను ఘనంగా జరపండి!
### వర్గ పోరాటాన్ని-గెరిల్లాయుద్ధాన్ని విస్తృతం-తీవ్రతరం చేద్దాం!
### 'సమాధాన్' దాడిని ఓడించి ప్రజాయుద్ధాన్ని పురోగమింపచేద్దాం!

ప్రజావిముక్తి గెరిల్లా సైన్య 22వ వార్షికోత్సవాలను దేశవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విప్లవోత్సాహంతో ఘనంగా జరపవలసిందిగా యావత్తు పార్టీ శ్రేణులకు, పీఎల్‌జీఏ యూనిట్లకు, విప్లవ ప్రజా ప్రభుత్వాలకు, ప్రజాసంఘాలకు, విప్లవ ప్రజానీకానికి భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ పిలుపునిస్తున్నది. దేశవ్యాప్తంగా ప్రజాయుద్ధ నిర్మూలనకు శత్రువు కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతక 'సమాధాన్' దాడిని తిప్పికొట్టవలసిందిగా వర్గపోరాటాన్ని-గెరిల్లాయుద్ధాన్ని విస్తృతం-తీవ్రతరం చేస్తూ ప్రజాపునాదిని పెంచుకుంటూ ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేయాల్సిందిగా పిలుపునిస్తున్నది.

పీఎల్‌జీఏ 22వ వార్షికోత్సవాల సందర్భంగా యావత్తు పార్టీ కమిటీలకు, కమాండ్లకు, పీఎల్‌జీఏ కమాండర్లకు-యోధులకు, పార్టీ సభ్యులకు, విప్లవ ప్రజా ప్రభుత్వాల, ప్రజాసంఘాల నాయకులకు-కార్యకర్తలకు, ప్రజా మిలిషియా సభ్యులకు, విప్లవ ప్రజానీకానికి రాజకీయ, సైనిక, నిర్మాణ, టెక్నికల్, సాంస్కృతిక రంగాలలో కృషి చేస్తున్న కామ్రేడ్స్‌కందరికీ విప్లవాభినందనలు తెలియజేస్తోంది. గాయపడిన కామ్రేడ్స్ త్వరగా కోలుకుంటారని విశ్వసిస్తున్నది.

గత సంవత్సర కాలంలో అసువులు బాసిన వీర గెరిల్లాలకు సీసీ తలవంచి వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిస్తోంది. గత 11 నెలల కాలంలో (2021 డిసెంబర్ నుండి 2022 నవంబర్ వరకు) దేశవ్యాప్తంగా 132 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారత విప్లవోద్యమ సమూల నిర్మూలన కోసం 2017 మే నెలలో 5 ఏళ్ల గడువుతో కూడిన విప్లవ ప్రతిఘాతక 'సమాధాన్' వ్యూహాత్మక దాడిని ప్రారంభించాయి. ఈ దాడిని ఓడించే లక్ష్యంతో పీఎల్‌జీఏ పార్టీ నాయకత్వంలో ఈ కాలమంతటా ప్రజా యుద్ధం-గెరిల్లా యుద్ధం చేపట్టింది. ఈ యుద్ధంలో ప్రజల, ప్రజా మిలీషియా భాగస్వామ్యాన్ని విడదీసి చూడలేం. కేంద్ర ప్రభుత్వం ఈ దాడిని సెప్టెంబర్‌లో సమీక్షించి రానున్న సంవత్సరానికి మరో కార్యాచరణ పథకాన్ని రూపొందించింది.

డిసెంబర్ 2021 నుండి నవంబర్ 2022 వరకు గడిచిన 11 నెలల కాలంలో పార్టీ నాయకత్వంలో పీఎల్‌జీఏ దేశవ్యాప్తంగా వివిధ గెరిల్లా జోన్లలో, ఎర్ర ప్రతిఘటనా ప్రాంతాల్లో దాదాపుగా 200 గెరిల్లాయుద్ధ చర్యలు నిర్వహించింది. ఈ చర్యల ద్వారా శత్రు పోలీసు, పారామిలిటరీ, కమాండో బలగాలకు చెందిన 31 మందిని నిర్మూలించి, 154 మందిని గాయపరిచింది. వారి నుండి 7 ఆధునిక ఆయుధాల్ని, వందలాది తూటాల్ని, ఇతర యుద్ధ సామగ్రిని స్వాధీనం చేసుకుంది. 69 మంది పోలీసు ఇన్‌ఫార్మర్లను, 7 గురు దోపిడీ రాజకీయ నాయకులను, ఆరుగురు ప్రజా శత్రువులను, ఆరుగురు ద్రోహులను నిర్మూలించింది. అనేక చోట్ల ప్రభుత్వ ఆస్తులను, దళారీ నిరంకుశ పెట్టుబడిదార్ల దోపిడి ఆస్తులను ధ్వంసం చేసింది. దాదాపు 100 ఎన్‌కౌంటర్లలో పోలీసు, పారామిలిటరీ, కమాండో బలగాలను పీఎల్‌జీఏ బలగాలు ప్రతిఘటించాయి.

మొత్తంగా చూస్తే ఈ 11 నెలల కాలంలో విప్లవ ప్రతిఘాతక 'సమాధాన్'-ప్రహార్ దాడిని ఓడించేందుకై మన పీఎల్‌జీఏ బలగాలు శత్రు సాయుధ బలగాలపై డెలిబరేట్ ఆంబుష్‌లు, అపార్చునిటి ఆంబుష్‌లు, స్నైపర్ చర్యలు, బూబీట్రాప్, రిమోట్ చర్యలు, సాబోటేజ్ చర్యలు, శత్రు సప్లయిల స్వాధీనం, ఇన్‌ఫార్మర్ల నిర్మూలన, విప్లవ ప్రతిఘాతకుల నిర్మూలన, ప్రజా శత్రువుల నిర్మూలన, పోలీసు క్యాంపులపై ఇంప్రూవైజ్‌డ్ ఆర్టిలరీతో షెల్లింగ్ మొదలయిన చర్యలు చేసింది, స్పైక్ హోల్స్ తవ్వింది.

గత రెండు సంవత్సరాలుగా దండకారణ్యం, బిహార్, ఝార్ఖండ్‌లలో పోలీసు క్యాంపులకు, గనులకు, రోడ్లు-వంతెనలకు, డ్యాములకు వ్యతిరేకంగా, పోలీసు హత్యాకాండలకు, నరసంహారాలకు వ్యతిరేకంగా, మొత్తంగా చూస్తే సామ్రాజ్యవాద కంపెనీలకు, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ కంపెనీలకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా, స్థానికంగా వాటి దళారీలకు

వ్యతిరేకంగా, కార్పొరేటీకరణ–సైనికీకరణకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు పెద్దఎత్తున కొనసాగుతున్నాయి.

దేశంలోని ఉద్యమ ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాల్లో సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలు, దేశీయ దళారీ పెట్టుబడిదార్ల కార్పొరేట్ కంపెనీలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మించతలపెట్టిన వివిధరకాల మౌలిక సదుపాయాల కల్పన–రోడ్లు, డ్యాములు, గనులు, పవర్ ప్లాంట్లు వ్యవసాయ రంగాన్ని, అడవులను కార్పొరేట్లకు అప్పగించడానికి వ్యతిరేకంగా, ఉద్యమ ప్రాంతాలను సైనికీకరించడానికి వ్యతిరేకంగా ఉద్యమ ప్రాంతాల్లో, బయట ప్రజా ఆందోళనలు కొనసాగుతున్నాయి. భీమా కోరేగావ్ తదితర కుట్ర కేసుల్లో బంధించబడిన రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని 'ఉపా' తదితర ఫాసిస్టు చట్టాలను రద్దు చేయాలని ప్రజా పోరాటాలు కొనసాగుతున్నాయి.

అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రజాయుద్ధ అంతర్జాతీయ సంఘీభావ కమిటీ (ఐసీఎస్‌పీడబ్ల్యుఐ) నాయకత్వంలో మన పార్టీపై, విప్లవోద్యమంపై దళారీ పాలకవర్గాల ఫాసిస్టు దాడికి వ్యతిరేకంగా, భారత ప్రజాయుద్ధానికి మద్దతుగా దాదాపు 30 దేశాలలో సంఘీభావ ఉద్యమాలు పెరుగుతున్నాయి.

మొత్తంగా చూస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు, దేశ ద్రోహకర విధానాలకు వ్యతిరేకంగా, సామ్రాజ్యవాదానికి, దళారీ నిరంకుశ పెట్టుబడిదార్లకు, భూస్వాములకు వ్యతిరేకంగా సాపేక్షికంగా వర్గపోరాటం విస్తృతం–తీవ్రతరమయినాయి. ఈ క్రమంలో వివిధ రకాల ఐక్యసంఘటన వేదికలు ఏర్పడుతున్నాయి. విప్లవోద్యమంలో భాగస్వామ్యం పెరుగుతోంది, మిత్రశక్తుల మద్దతు పెరుగుతోంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యమ ప్రాంతాలలో ఆరున్నర లక్షల పోలీసు, అర్ధ సైనిక, కమాండో బలగాలను మోహరించాయి. సీఆర్‌పీఎఫ్ 2020 ప్రారంభం నుంచి 2021 మార్చ్ మధ్య కాలంలో 23, 2022 మార్చి వరకు 35 ఫార్వార్డ్ ఆపరేషనల్ బేసుల్ని ఏర్పాటు చేసింది. గత దశాబ్ద కాలంగా రాజ్యం రకరకాల డ్రోన్లను ఉపయోగిస్తున్నది. లంపెన్ యువతను చేరదీసి స్వయం ఉపాధి పథకాల పేరుతో ఇన్‌ఫార్మర్లుగా మార్చుకుంటున్నది.

అంతర్జాతీయంగా, 2008 నుండి కొనసాగుతున్న ఆర్థిక సంక్షోభంలో స్వల్ప వెసులుబాట్లు వున్నప్పటికీ సామ్రాజ్యవాద ద్రవ్య, ఆర్థిక సంక్షోభం తీవ్రతరమవుతూనే వుంది. ప్రపంచంలోని అత్యధిక దేశాలు ఆర్థిక మాంద్యం బారిన పడతాయని అది హెచ్చరించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మూడోవంతు ఈ ఏడాది, లేదంటే వచ్చే ఏడాది కుంచించుకుపోతుందని, ప్రపంచంలోని మూడు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, యూరోపియన్ యూనియన్, చైనాలు స్తంభిస్తాయని ఐఎమ్‌ఎఫ్ అంచనా వేసింది. సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాల అమలుతో పెట్టుబడిదారీ–సామ్రాజ్యవాద దేశాల్లో కార్మిక వర్గం మరింతగా పోరాట బాట పడుతున్నాయి.

నరేంద్ర మోదీ నాయకత్వంలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టులు 2047 నాటికి దేశాన్ని 'హిందు రాష్ట్రం'గా మార్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. విప్లవ–ప్రజాస్వామిక శక్తులు, పీడిత వర్గాలు, పీడిత సాంఘిక సముదాయాలు, పీడిత జాతులన్ని సమైక్యంగా సంఘటిత ప్రతిఘటనోద్యమాన్ని, ప్రజాయుద్ధాన్ని కొనసాగించాల్సిన అవసరం వుంది. నేడు భారత ప్రజల ముందున్న ప్రప్రథమ, అత్యంత ముఖ్యమైన, ప్రధానమైన, తక్షణ కర్తవ్యం ఇదే.

రానున్న రోజుల్లో ప్రపంచంలో, దేశంలో ప్రజాపోరాటాల వెల్లువతో పాటు ప్రపంచవ్యాప్తంగా మూడవ వరుస విప్లవాల వెల్లువ తలెత్తనుంది.

రాజ్యాధికార సాధన కోసం విశాల ప్రజానీకాన్ని రాజకీయంగా జాగృతం చేసి వర్గ పోరాటాన్ని, గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయడం అగ్రగామిగా కమ్యూనిస్టు పార్టీ బాధ్యత. తద్వారా 'సమాధాన్' దాడిని ఓడిస్తాం, విప్లవోద్యమాన్ని పురోగమింపజేస్తాం. అంతిమ విజయం సాధిస్తాం.

పీఎల్‌జీఏ 22వ వార్షికోత్సవాల సందర్భంగా ప్రజాయుద్ధంలో సాధించిన విజయాలను ఎత్తిపడదాం. 'సమాధాన్' విప్లవ ప్రతిఘాతక దాడిని ఎదిరించి నిలిచిన విప్లవోద్యమపు అజేయతను ఎలుగెత్తి చాటుదాం.

Abhay

**అభయ్**

**అధికార ప్రతినిధి**

**కేంద్ర కమిటీ**